విజయవాడ వార్త

# యువతి ఆత్మహత్య

**విజయవాడ/మచిలీపట్నం, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) :** సోషల్ మీడియాలో పరిచయమైన వ్యక్తి ప్రేమ పేరుతో మోసం చేయడంతో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కృష్ణాజిల్లా మచిలీపట్నం గొడుగుపేటలో చోటుచేసుకుంది. ప్రేమించిన వ్యక్తి రూ.5 లక్షల కట్నం ఇస్తేనే పెళ్లికి ఒప్పుకుంటానని తెగేసి చెప్పడంతో మనస్తాపం చెందిన యువతి ఎలుకల మందు మింగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మంచిలీపట్నం గొడుగుపేటకు చెందిన రాగశ్రీకి కోనసీమ జిల్లా మండపేటకు చెందిన లీలా కుమార్ అనే వ్యక్తితో ఇన్ స్టా గ్రామ్ లో పరిచయం ఏర్పడింది. వారిద్దరి పరిచయం ప్రేమగా మారింది. రాగశ్రీ పెళ్లి ప్రస్తావన తీసుకురాగా తనకు రూ.5 లక్షలు కట్నం ఇస్తేనే పెళ్లి చేసుకుంటానని చెప్పాడని, దీంతో ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయని కుటుంబ సభ్యులు తెలిపారు. మనస్తాపంతో రాగశ్రీ ఎలుకల మందు తిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా, కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో విజయవాడ ఆస్పత్రికి తరలించారు. విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాగశ్రీ మరణించింది. కూతురి ఆత్మహత్యపై తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమ పేరుతో తన కూతురిని లీలా కుమార్ ఇబ్బంది పెట్టాడని, అతన్ని అరెస్ట్ చేసి, శిక్షించాలని డిమాండ్ చేశారు. రాగశ్రీ ఆత్మహత్య స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# యుద్ధ ప్రాతిపదికన కృష్ణా శుద్ధి జలాలు సరఫరా..

## ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు సత్వర రిపేర్లు

**ఎ కొండూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో ఈ వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి నివారణకు ఓహెచ్ఎస్ఆర్ ద్వారా 90వేల లీటర్లు శుద్ధి కృష్ణాజలాలలు ప్రజలకు ఉదయం సాయంత్రం సరఫరా చేస్తున్నట్లు అలాగే ఇళ్లల్లో అవసరాల కొరకు విద్యుత్ మోటార్ బోరు నీరు ఓహెచ్ఎస్ఆర్ ద్వారా సరఫరా



జరుగుతుందని గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి యరమల కోటిరెడ్డి ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. ఓహెచ్ఆర్ ట్యాంక్ వద్ద పగిలిన వాటర్ నింపే పైపును ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు ఆదేశం మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్ టిడిపి మండల మాజీ అధ్యక్షుడు గ్రామ పుర ప్రముఖులు గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి చొరవతో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి జిఎస్‌డబ్లుఎస్ డిప్యూటీ ఎంపిడివో భవానీ పర్యవేక్షణలో పంచాయతీ అభివృద్ధి అధికారి యరమల కోటిరెడ్డి యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు చేయించి సత్వరమే తాగునీరు ఇబ్బంది లేకుండా చేసిన అవిశ్రాంత కృషిని గ్రామప్రజలు ప్రశంసించారు.

# కల్వరి సియోను ప్రార్ధన మందిరంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

**ఎ కొండూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో కల్వరి సియోను ప్రార్ధన మందిరంలో పాస్టర్ కొచ్చర్ల విజయరావు, చంద్రమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ వేడుకలను విశ్వాసులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కల్వరి సియోను ప్రార్ధన మందిరంలో పాస్టర్ విజయరావు చంద్ర దంపతులు ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న విశ్వాసులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఏసుప్రభువు కృపకు పాత్రులవ్వటం పట్ల విశ్వాసులు పాస్టర్ కొచ్చర్ల విజయరావు చంద్ర దంపతులను దీవించారు.



# సాంఘిక సంక్షేమ స్ఫూర్తి ప్రధాత బాబు జగ్జీవన్ రామ్

**విజయవాడ, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘసంస్కర్త, రాజకీయవేత్త, దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది శ్రీ బాబు జగ్జీవన్ రామ్ గారు దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు, ఆదర్శాల స్ఫూర్తితో ప్రతిఒక్కరూ



ముందడుగు వేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శ్రీ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి మహోత్సవం సందర్భంగా స్థానిక రామవరప్పాడు రింగ్ సెంటర్ వద్ద జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కేవీల్ హర్షిత, వివిధ శాఖల అధికారులు, స్థానిక పెద్దలతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధునిగా, సంఘ సంస్కర్తగా, సమర్థవంతమైన పరిపాలకుడిగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ కేంద్ర కార్మిక శాఖతో పాటు వివిధ శాఖల మంత్రిగా బాబు జగ్జీవన్‌రామ్ గారు విశిష్ట సేవలు అందించారని, కనీస వేతనాలు చట్టం, ప్రావిడెంట్ ఫండ్ చట్టం వంటి ఎన్నో చట్టాల నిర్మాణంతో పాటు కష్టజీవుల, శ్రామికుల సాంఘిక భద్రతకు దారులు వేసిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్‌డబ్ల్యూవో వీఎస్ఎస్ గణేష్ బాబు, సూపరింటెండెంట్ ఎన్.బాబురావు, వివిధ శాఖల అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నేతలు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయం

## అదనపు కమీషనర్ ఎ.రవీంద్రరావు

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** బాబు జగజ్జీవనరాం జీవితం ఆదర్శనీయమని కార్పొరేషన్ అదనపు కమీషనర్ ఎ.రవీంద్రరావు పేర్కొన్నారు. ఆదివారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం వద్ద బాబు జగజ్జీవనరాం జయంతి సందర్భంగా విఎంసి సిబ్బందితో కలిసి ఆయన జగజ్జీవన రాం చిత్రపటానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ బాబు జగజ్జీవన్‌రాం దేశ సేవకునిగా చరిత్రలో చిరస్థాయిగా నిల్చారన్నారు. ఆయన దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడి,సమానత్వం,



సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. బాబు జగజ్జీవన్‌రాం భారత రాజకీయం,సమాజంలో మార్పులు తీసుకురావడంలో కీలకపాత్ర వహించారని,ఆయన ఆశయాలు,సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సమానంగా ఎదగాలన్నది ఆయన లక్ష్యమని గుర్తు చేశారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం



నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గర లోని కార్యాలయంలో సంప్రదించవచ్చున్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదులను స్వీకరిసా_రని అధికారులందరూ జోనల్ కార్యాలయాలతో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# పేరుకే చలివేంద్రం..మంచినీరు లేని కూలర్..

**ఎ కొండూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** విజయవాడ తిరువూరు జాతీయ రహదారి-30 పక్కన ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెంలో గ్రామ పంచాయతీ వారు ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రంలో గత కొన్ని రోజుల నుండి పంచాయతీ సెక్రటరీ మంచినీరు సరఫరా చేయకపోవడం పట్ల ప్రజలు పాదచారులు ప్రయాణీకులు ఎండవేడిమికి దప్పికతీర్చుకోడానికి చలివేంద్రంలో నామమాత్రం ఏర్పాటు చేసిన కూలర్‌లో మంచినీరు పోసే నాథుడే లేకపోవడంతో ప్రజలు దాహమో రామచంద్రా అంటూ మంచినీటికి కేకలు పెడుతున్నారు. ఈ నెల 2 నుండి గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో పాటు గ్రామ పంచాయతీకి రెగ్యులర్ సెక్రటరీ విధి నిర్వాహణలో అలసత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరి స్తుండడంతో చలివేంద్రంలో మంచినీరు




లేకపోవడం శోచనీయం ఇకనైనా ఈ ఎండాకాలంలో ఈ చలివేంద్రంలో మంచినీరు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుని దాహార్తిని తీర్చాలని గ్రామ ప్రజలు ప్రయాణీకులు పాదచారులు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు జిల్లా పంచాయతీ ఆఫీసర్‌కు డిఎల్‌పివో విజయవాడ (గొల్లపూడి) వారికి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్119వ జయంతి వేడుకలు

పెనమలూరు ఏప్రిల్5,ప్రభాతవార్త : క్రమశిక్షణ పట్టుదలతో దేశం ఉపప్రధానిగా ఎదిగిన బాబూజగజ్జీవన్‌రామ్ జీవితం నేటి యువతకు మార్గదర్శకం అని పెనమలూరు నియోజకవర్గ శాశనసభ్యులు బోడేప్రసాద్ తెలిపారు.ఆదివారం తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని యనమలకుదురు గ్రామంలో స్వర్గీయ బాబూజగజ్జీవనరామ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బిజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తాడిగడప సెంటర్ వంద అడుగులరోడ్డు కూడలిలో ఉన్న జగజ్జీవనరామ్,అంబేద్కర్ విగ్రమాలకు నివాళులంర్పించి బహుజన పోదరులకు బిజేఆర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వతంత్ర్య సపరయోధుడిగా,క్రమశిక్షణ కలిగిన దళిత నాయకుడిగా కేద్ర ప్రభుత్వంలో 30సంవత్సరాలుగా ఎంపిగా మంత్రిగా బాధ్యతలు నిర్వహించి 1977ప్రపంచ యుద్ధం సమయంలో కేద్ర వ్యవసాయశాఖామంత్రిగా సేవలు అందించి 1979లో కేంద్రంలో ఉపప్రధానిగా పనిచేసిన ఏకైక దళిత నాయకుడిగా గుర్తింపు పొంది దేశంలో దళితులకు దిక్సూచిగా చరిత్రలో గర్తుండిపోయే వ్యక్తిత్వం బాబూజగజ్జీవనరామ్ దని నేటి యువత బిజేఆర్ జీవిత చరిత్రను మార్గదర్శకంగా తీసుకొని ఉన్నత స్థాయిలోకి రావాలని



ఆకాంక్షించారు.

**పామర్రులో....**

కృష్ణాజిల్లా గండ్రపువానిగూడెం మామిళ్ళపల్లి గ్రామంలో డాక్టర్ బాబూజగజ్జీవనరామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పామర్రు మాజీ శాశనసభ్యులు కైలే అనిల్‌కుమార్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగువర్గాల అభ్యున్నతి అణగారిన ప్రజల సమానహక్కులకోసం బాబూజగజ్జీవనరామ్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు.

**ఉయ్యూరులో....**

ఉయ్యూరు మండలం కడవకొల్లు, కృష్ణాపురం,కపిలేశ్వరపురం,వమిడిముక్కల,గురజాడ,చిన్న ఓగిరాల,తోట్లవల్లూరు మండలం గరికపర్రు,యలమర్రు, పెనమకూరు,తోట్లవల్లూరు,బలిపర్రు,పెదమద్దాలి,వెంట్రప్రగడ, గ్రామాలలో జయంతి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి.

**కంకిపాడులో....**

భారతదేశపు మొదటి ఉపప్రధాని బాబూజగజ్జీవనరామ్‌ని స్మరించుకుంటూ ఆయన జయంతి సందర్భంగా విగ్రహాలకు ఘననివాళులర్పించిన మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం,రాష్ట్ర గౌడకార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి పూలమాలలు వేసి నివాళులంర్పించారు.ఈ కార్యక్రమంలో తట్టుకూరి రమణ,నక్కలపూడి మురళి,గొరిపర్తి గోపయ్య,వల్లూరి రాంబబాబు,వీరంకి పరశురాం,ఉప్పులూరి గోపాలకృష్ణ,లుక్కా రేణుక,చింతపల్లి వెంకటేశ్వరరావు, ఇంటూరిరాము,శ్రీను,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులపై మాజీ మంత్రి వ్యంగధోరణి తగదు

**విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** వైఎస్ఆర్‌సిపిలో సీనియర్ నాయకులుగా గత ప్రభుత్వంలో మంత్రిగా సీనియర్ రాజకీయ నాయకుడిగా పనిచేసిన పేర్ని నాని ఇటీవల కృష్ణా జిల్లాలో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ తదితర శాఖల ఉద్యోగులు మరియు అధికారులపై వ్యంగంగా మరియు బెదిరింపు ధోరణిలో వ్యాఖ్యలు చేయడం పట్ల ఏపీజెఎసి అమరావతి రాష్ట్ర కమిటీ తరపున తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఖండిస్తున్నామని పాలనా వ్యవస్థను సమర్ధంగా నడిపించడం వంటి అత్యంత కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు అధికారులపై ఎవరైనా విధి నిర్వహణలో తప్పులు తప్పు చేసి ఉంటే చట్టం ప్రకారం ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోమని మీడియా ద్వారా ఉద్యోగులను అవమానకర చులకన బెదిరింపు ధోరణిలో మాట్లాడడం వారికి భావ్యం కాదని చట్టం తెలిసిన మాజీ మంత్రి అలా మాట్లాడటం చాలా బాధాకరమని వారన్నారు. ఏపిజెఎసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు సెక్రెటరీ జనరల్ పలిశెట్టి దామోదర రావు అసోసియేట్ చైర్మన్ టీవీ ఫణి పేర్రాజు కోశాధికారి తిమ్మసర్తి నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు.

# అత్యంత వైభవంగా వత్సవాయి బాలోత్సవాలు

**వత్సవాయి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** వత్సవాయిలో బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వత్సవాయి బాలోత్సవం ఆధ్యాత్మికము అత్యంత వైభవంగా జరిగింది. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి సాంస్కృతిక మహోత్సవం పేరిట నిర్వహించడం ఈ కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసనమండలి సభ్యులు కేవీస్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ మండల కేంద్రంలో భారీ స్థాయిలో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించడానికి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందించదగ్గ విషయం అన్నారు. విజ్ఞాన కేంద్ర రాష్ట్ర సమన్వయకర్త రామరాజు మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం అనిత కాలంలోనే పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచి గుర్తింపు పొందిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహించాలని తెలిపారు. ప్రవాస భారతీయులు చిరుమామిళ్ల




రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి చక్కటి అవకాశాలను ఉపయోగించుకొని వారిలో కళల పట్ల ఉన్న ఆసక్తిని ఇంకా పెంపొందించుకొని ఉత్తమ ప్రతిభను కనబరచాలన్నారు. ఈ సభకు విజ్ఞాన కేంద్ర అధ్యక్షులు చిరుమామిళ్ల హనుమంతరావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో విజ్ఞాన కేంద్ర కమిటీ సభ్యులు బొగవరపు రాజా, స్థలదాత పులిపాటి చంద్రశేఖర రావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జరినా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వత్సవాయిలో ఉన్న ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల విద్యార్థులు, ఖమ్మంపాడు, పోలంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు తమ కళలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**తిరువూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టౌన్ పట్టణంలోని ఫ్యాక్టరీ సెంటర్ నందు బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు.బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఏపీ ఆర్గానిక్ సర్టిఫికెట్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్ మరియు కూటమి నేతలు



ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ దేశ స్వాతంత్ర్యసమరయోధుడిగా సామాజిక న్యాయానికి కట్టుబడి పని చేసిన మహానాయకుడిగా గుర్తుండిపోతారన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. భారత ఉప ప్రధానిగా బాబు జగజ్జివన్ రామ్ అందించిన సేవలు చాలా గొప్పవి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఆహార భద్రత కార్మిక చట్టాలను చేసిన వ్యక్తి బాబు జగజ్జివన్ రామ్ గొప్ప పార్లమెంట్ నేత 30 సంవత్సరాల సుదీర్ఘ కాలం కేంద్ర మంత్రి పనిచేసిన రాజకీయ నేత బాబు జగజ్జీవన్‌రామ్ సమాన హక్కులు సమాన అవకాశాలు అందే సమాజ నిర్మాణమే ఆయన ఆశయమని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు బొద్దుకోళ్ళ ప్రేమరాజు దుబ్బాక వెంకటేశ్వర్లు మోదుగు వెంకటేశ్వరరావు తాళ్ళూరి రామారావు కొత్తపల్లి ఆనంద్ స్వరూప్ కామాల రామారావు గత్తం నాగేశ్వరరావు పెరుమాళ్ళ నిరంజన్ మేకల వేణు అబ్దుల్ హుస్సేన్ జీడిమళ్ళ సత్యవతి కందిమళ్ళ శేషగిరిరావు జనసేన పార్టీ నాయకులు లింగినేని సుధాకర్ (అడ్వకేట్) పసుపులేటి రవీంద్ర కొలికపోగు రామకోటమ్మ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ జంగాల మురళీ మూడు దుర్గారావు భవానీ బీజేపీ నాయకులు నల్లగట్ల రాంబాబు మరియు వివిధ హోదాలో ఉన్న కూటమి నేతలు మహిళలు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా ఈస్టర్ వేడుకలు

**కంకిపాడు ఏప్రిల్5,ప్రభాతవార్త :** మరణాన్ని గెలిచి తిరిగి లేచిన యేసుక్రీస్తు వారి విజయం సర్వమానవాళి విజయమని మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ తెలిపారు.ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం క్రిస్టియన్ యునైటెడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు మజ్జిగ పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పట్టణ వ్యాప్తంగా క్రిస్టియన్ యునైటెడ్ వారు 8చోట్ల ఒకేసారి మజ్జిగ పంపిణీని నిర్వహించడం విశేషమన్నారు.బైబిల్‌లో యేసుక్రీస్తు భగవద్గీతలో శ్రీకృష్ణుడు,ఖురాన్‌లో అల్లాహ్ పరులకు సహాయపడుతూ పదిమందికి మంచి చేయాలని చెప్పి ఉన్నారని మనమందరం కులమతాలకు అతీతంగా అన్నదమ్ములవలె కలసి మెలసి ఉందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ,ఉయ్యూరు సిఐ టి.వి.రామారావు,టౌన్ ఎస్.ఐ.లోకేశ్వరి,వైద్యులు జాన్‌దేవిడ్, విజయ్,న్యాయవాది చంటిబాబు, పరిమి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలకు మెరుగైన అవకాశాలు

**విజయవాడ, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) :** పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు, సృజనాత్మకత కలిగిన వ్యక్తులను ఒకే వేదికపైకి తీసుకొచ్చే లక్ష్యంతో ఇటీవల ఏర్పాటైన ఫౌండర్స్ రూఫ్ కార్యకలాపాలు విజయవంతంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. పరిశ్రమలు స్థాపించాలనుకునేవారికి, ఇప్పటికే ప్రారంభించిన పరిశ్రమల విజయవంతానికి మెరుగైన దిశానిర్దేశం పొందేందుకు ఇలా వివిధ అంశాలకు సంబంధించి పరస్పరం ఆలోచనలు పంచుకునేందుకు, సహాయసహకారాలు అందుకునేందుకు విష్ణు, జగదీష్ వ్యక్తులు ఫౌండర్స్ రూఫ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ప్రతి ఆదివారం వివిధ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తోంది. ఈ ఆదివారం బెరం పార్కులో జరిగిన సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో మాట్లాడారు. వారి వ్యాపార ఆలోచనలను, భవిష్యత్తు కార్యాచరణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి ఆదివారం నిర్వహించే ఫౌండర్స్ రూఫ్ మీటప్స్ ద్వారా ప్రత్యక్షంగా పరిచయాలు పెంపొందించుకోవడం, పటిష్ట సంబంధాలను ఏర్పరచుకోవడం, స్టార్టప్ ఆలోచనలను ప్రదర్శించడం వంటి అవకాశాలు లభిస్తాయని.. విజయవాడలో స్టార్టప్ సంస్కృతిని మరింత బలోపేతం చేయడానికి, పారిశ్రామిక వేత్తలకు సహకార వాతావరణాన్ని కల్పించడానికి ఈ వేదిక కీలకంగా నిలుస్తుందని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు

**పెనమలూరు/మచిలీపట్నం ఏప్రిల్5,ప్రభాతవార్త :** పెడన మండలంలో దొంగలు దూకుడుగా ఇళ్ళలో చోరీలకు పాల్పడుతుండడంతో పోలీసులు ఒక పథకం ప్రకారం ప్రత్యేకడ్రైవ్‌ను నిర్వహించారు.కృష్ణాజిల్లా ఎస్పి వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు మచిలీపట్నం ఇన్‌ఛార్జ్ డిఎస్‌పి కె.ధర్మేంద్ర ఆధ్వర్యంలో పెడన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్రప్రసాద్ పర్యవేక్షణలో పోలీసులు ఆదివారం తనిఖీలు నిర్వహించారు. కృష్ణాజిల్లా పెడన నియోజక వర్గంలో ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. గూడూరు ఎస్ఐ దివ్యప్రకాష్ పెడన ఎస్ఐ బషీర్‌నిషా, మచిలీపట్నం



సబ్‌డివిజన్ క్రైమ్‌పార్టీ ఏఎస్ఐ జె.శ్రీనివాస్ సిబ్బంది కలసి ప్రత్యేక దాడులు నిర్వహించారు.గూడూరు పోలీసుస్టేషన్ పరిధిలోని గత సంవత్సర కాలంగా ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసారు.దొంగల ముఠాగుట్టును ఛేదించి వారివద్ద నుండి 99057గ్రాముల బంగారం 437గ్రాముల వెండి మూడు సెల్‌ఫోన్లు రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ చేసిన నిందితులపై కేసు నమోదు చేసి,రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**తిరువూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్‌లో స్వర్గీయ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి. ఆయన ఈ దేశానికి వివిధ హోదాలలో చేసిన సేవలను గుర్చి తిరువూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు బొద్దు ప్రకాశరావు,పట్టణ అధ్యక్షులు జీవన్‌బాబు కొనియాడారు. నేటి తరానికి వారు ఆదర్శప్రాయులని కీర్తించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజా కృష్ణమోహన్, ఇజ్జాడ జగన్నాథం, చిన్నంశెట్టి నాగేశ్వరరావు, జీడిమల్ల బాలు, చావల రంగయ్య, చక్రాల హరిబాబు, కొత్తగుండ్ల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరులకు ఈస్టర్ ప్రాముఖ్యతను తెలిపిన ఎంపిపి కాలసాని దంపతులు

**ఎ కొండూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ఈస్టర్ సండే పర్వదినం సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు చెన్నారావు (రాద్దు) దంపతులు మండలంలోని క్రైస్తవ సోదరులకు ఈస్టర్ పండుగ ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా ఈస్టర్ పండుగ ప్రాముఖ్యతను వివరించి ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.



## సమాజాన్ని సంస్కరించే చైతన్య కిరణాలు నాటికలు : బుద్దా వెంకటరమణ

**యడ్లపాడు, ఏప్రిల్ 5 , ప్రభాతవార్త :** ప్రజా జీవన సమస్యల్ని ఆవిష్కరిస్తూ సంఘాన్ని సంస్కరించే చైతన్య కిరణాలు పరిషత్ నాటికలని ఏపీ సాంస్కృతిక నాటక పరిషత్ అధ్యక్షులు బుద్ద వెంకట రమణ పేర్కొన్నారు. మండలకేంద్రమైన యడ్లపాడు గ్రామంలో జరుగుతున్న 23 వ జాతీయ స్థాయి





పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం మూడో రోజు నాటికల పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమకాలిన పరిస్థితులను కళారూపాలుగా చూపుతూ వాటిని పరిష్కరించే అస్త్రాలకు వేదిక రంగస్థలం అని అన్నారు. కనుమరుగవుతున్న నాటక రంగానికి పరిషత్తులే జవసత్వాలు అందిస్తున్నాయన్నారు. నాటక రంగాన్ని పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న కళాకారులకు, కళాభిమానులకు, దాతలు, నిర్వాహకులు అభినందనీయులు అన్నారు. టీవీలు, సినిమాలు, ఓటీటీలు షార్ట్ ఫిలింలు వంటి సామాజిక మాధ్యమాలకు మూలం నాటకమే అన్నారు. యడ్లపాడు లో నిర్వహిస్తున్న సుందరయ్య కళా నిలయం పరిషత్తు నాటికల పోటీలు జాతీయస్థాయిలో నేడు దేశవ్యాప్తంగా ఖ్యాతి గణించటం సామాన్యమైన విషయం కాదన్నారు. ఇక్కడి ప్రదర్శనల ను వీక్షి ంచేందుకు వేలాదిగా ప్రేక్షకులు హాజరు కావడం అభినందనీయమన్నారు. అనంతరం చైతన్య భారతి సంగీత నృత్య నాటక పరిషత్ అధ్యక్షులు రాయ ప్రోలు భగవాన్, ప్రస్తుత సంవత్సర ఉగాది పురస్కార గ్రహీత ఎఫర్ట్ డైరెక్టర్ జాస్తి వెంకట మోహన్ రావు, యడ్లపాడు ఎస్.ఐ టి శివరామకృష్ణ, ప్రజాశక్తి మేనేజర్ హరికిషన్, డిప్యూటీ ఎడిటర్ రాంభూపాల్ సుందరయ్య కళానిలయం అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు చేస్తున్న కళాసేవను కొనియాడారు. ముందుగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి వారు అభ్యుదయ గేయాలతో ఆయనకు నివాళులు అర్పించారు. ఈ క్రమంలో పరిషత్తు నిర్వాహకులు, నాటక రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు రామదూత స్వామి దివ్యధామంలో నిర్వహించిన పవిత్ర యజ్ఞ కార్యక్రమాలకు హాజరయ్యారు. కలియుగ ప్రత్యక్ష దైవం దత్తావధూత భగవాన్ శ్రీశ్రీశ్రీ రామదూత స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రారంభమైన "శ్రీ వేణుదత్త అభయమాల ధారణ" మరియు "శ్రీ సువర్ణ దత్తలక్ష్మీ ప్రదక్షిణ ప్రారంభ మహోత్సవం"లో ఎమ్మెల్యే అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించిన



అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండాలన్నారు. నవ్యాంధ్ర గడ్డపై అభివృద్ధి పరుగులు తీయాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి గుండెకాయ వంటి అమరావతి రాజధాని నిర్మాణం మరియు పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి కావాలని ఆ దిశగా సాగుతున్న పనులకు దైవ ఆశీస్సులు ఉండాలని కోరారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ సమర్థవంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రగా మారాలని ఆకాంక్షించారు. తన నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, నియోజకవర్గం అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో నిలవాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి , మండల పార్టీ ప్రెసిడెంట్ విశ్వేశ్వరరావు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శాశ్వత రాజధాని అమరావతి కల సాకారమైంది : ఎమ్మెల్యే జూలకంటి

**కారంపూడి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఒప్పిచర్ల కల్యాణ మండపంలో మహిళా రైతుల ఆధ్వర్యంలో ఆదివారం భారీ రంగవల్లులు తీర్చి, శాశ్వత రాజధాని అమరావతిని ఆమోదించిన



సందర్భంగా మహిళా రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా రైతులు వేసిన ముగ్గుల దీపాలను ఆయన వీక్షించారు. మహిళలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతి కావడంతో సంబరాలు చేసుకుంటున్నారు. రాజధాని రాకతో ఎంతోమంది బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు రానున్నాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసత్యాలు మానుకో పిన్నెల్లి

**కారంపూడి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అసత్యాలు మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టే విధంగా వ్యవహరించడం సిగ్గు చేటు అని మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్‌యాదవ్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేక మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురించి అసత్యాలు మాట్లాడటం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ప్రజల్లోకి వెళ్లడానికి మొహం చెల్లక కులాలు, మతాల మధ్య గొడవలు సృష్టించి రాజకీయ పబ్బం గడపడానికి పిన్నెల్లి అసత్యాలు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే చర్చకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.

## జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### -జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట, ఏప్రిల్5, ప్రభాతవార్త:** కార్మికుల హక్కుల కోసం, రైతుల సంక్షేమం కోసం, దేశ ఆర్థికాభివృద్ధి కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన గొప్ప నాయకుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్




పెంటేల బాలాజి అన్నారు. దేశ తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని టీడీపీ ఎస్సి సెల్ నాయకులు కొండా వీరయ్య, కుల్లి చినబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జగ్జీవన్‌రామ్:** ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలాజి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, ఉన్నత ఆలోచనలు, కష్టపడి పనిచేయడం, నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండేలా కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఎదగాలని సూచించారు. యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం, పేదల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చురుగ్గా పాల్గొని, మహాత్మాగాంధీ ఆలోచనలకు ప్రేరణగా నిలిచారని చెప్పారు. కేంద్ర మంత్రిగా దేశాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ప్రతి మనిషికి సమాన హక్కులు ఉండాల్సి అనే ఆయన సిద్ధాంతం నేటి సమాజానికి కూడా మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన మార్గాన్ని కుటమి ప్రభుత్వం అనుసరిస్తున్నదని వెల్లడించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ రఫాని, నియోజకవర్గం ఎస్ సి సెల్ అధ్యక్షులు, వీరయ్య, పట్టణ అధ్యక్షులు కుల్లి చినబాబు, మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ పిల్లి కోటి, వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు, జనసేన వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచుల సేవలు గుర్తించుకుంటాం : డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** పార్టీకి, ప్రజలకు సేవ చేసిన సర్పంచులను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో పదవీకాలం ముగిసిన నరసరావుపేట, రొంపిచర్ల గ్రామ సర్పంచ్లకు ఆదివారం స్థానిక లింగంగుంట్లలోని వైసీపీ పల్నాడు జిల్లా




కార్యాలయంలో డాక్టర్ గోపిరెడ్డి, శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర వైసీపీ ఇంటలెక్చువల్ విభాగం కార్యదర్శి ఈఎం స్వామి మాస్టర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో ముందుగా దివంగత మహానేత డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ పదవీకాలం ముగిసినప్పటికిని వారు తమ సేవలను పార్టీకి అందించి, తిరిగి వైయస్. జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునే వరకు బాధ్యతగా పనిచేయాలని కోరారు. రాబోయేది మన ప్రభుత్వమే అన్నారు. మన ప్రభుత్వంలో మీ అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వంలో వైఎస్. జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి, అనేక మంచి పనులు చేసినప్పటికీ అధికారం కోల్పోవడం జరిగిందని అన్నారు. మన ప్రభుత్వ హయాంలో చేసిన మంచి పనుల్లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం 1 కూడా చేయలేదన్నారు. పేదలకు ఒక సెంటు స్థలం కూడా ఇవ్వలేదని చెప్పారు. కొత్తగా ఒక పెన్షన్ కూడా ఇవ్వకపోగా 5 లక్షలకు పైగా పాత పెన్షన్లను తీసి వేసారని పేర్కొన్నారు. ప్రతి సర్పంచ్ వైయస్. జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట, రొంపిచర్ల మండలాల వైసీపీ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

**కారంపూడి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు నేటి యువత పాడుపడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం దాసు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కారంపూడిలోని మాచర్ల రోడ్డులో ఏర్పాటు చేసిన బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగజ్జీవన్‌రామ్ ఆశయాలను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షందాసును స్థానిక ఎస్సీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాల్వ పేరయ్య, దాసు, తదితర ఎస్సీ నాయకలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## మాచర్ల సీఐ వెంకటరమణ సస్పెండ్

**మాచర్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మాచర్ల సీఐ తురక వెంకటరమణ సస్పెండ్‌కు గురయ్యారు. ఈ మధ్యకాలంలో ఓ యువతి ఆత్మహత్య ఘటనలో నిందితుడికి సహకరించారనే ఆరోపణలు నిరూపితం కావడంతో ఆయన సస్పెండ్‌కు గురయ్యారు. వివరాల్లోకి మాచర్లకు చెందిన యువతి చౌడేశ్వరి హత్య కేసులో యువతి తండ్రే హంతకుడు. ఈ కేసులో సాక్ష్యాలు తారుమారు చేయడానికి నిందితుడికి పూర్తి సహకరించి పెద్దమొత్తంలో అతని నుంచి డబ్బులు తీసుకున్నట్లుగా ఆరోపణలు వచ్చాయి. అంతర్గత విచారణ జరిపి ఆరోపణలు నిజమే అని తేలడంతో జిల్లా ఎస్పీ సీఐని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.



## వైసీపీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి

**మాచర్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య ఉద్యమ నేత, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హర్షియా సుల్తానాను అభినందించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: ఐడీసీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల 7వ టీ10 జాతీయ క్రికెట్ ఛాంపియన్‌షిప్-2026లో ఆంధ్రప్రదేశ్ మహిళల జట్టు విజేతగా



నిలిచి చరిత్ర సృష్టించడం గర్వకారణమని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అన్నారు. దేశవ్యాప్తంగా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, కేరళ వంటి బలమైన జట్లను సమర్థంగా ఎదుర్కొని ఆంధ్రప్రదేశ్ జట్టు అజేయంగా నిలవడం రాష్ట్ర క్రీడా ప్రతిభకు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ చారిత్రాత్మక విజయానికి పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం కారుచోల గ్రామానికి చెందిన షేక్ మక్బూల్ గారి కుమార్తె హర్షియా సుల్తానా తన అద్భుత ప్రతిభతో కీలక పాత్ర పోషించడం విశేషమని కొనియాడారు. ఈ సందర్భంగా హర్షియా సుల్తానా తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఆట తీరు, ప్రతిభా సామర్థ్యాల గురించి ఎమ్మెల్సీ ప్రత్యేకంగా అడిగి తెలుసుకుని, జట్టు విజయంలో ఆమె చూపిన నైపుణ్యాన్ని ప్రశంసించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి మహిళా జట్టులో స్థానం సంపాదించి, మన ప్రాంతానికి మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మహబూబ్ సుభాని, షేక్ అలీ అక్బర్, షేక్ ఫర్హత్, షేక్ సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## త్రికోటేశ్వర స్వామి ఆలయానికి విరాళం అందజేత

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖశైవక్షేత్రమైన కోటప్పకొండ పై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వర స్వామి కి చిలకలూరిపేటకు చెందిన మోరపాకుల విజయ సారధి జ్యోతి ల కుమార్తె లిఖిత గౌడ్రూ. 25,101 లు విరాళంగా



అందజేశారు. అలాగే శాశ్వత అన్నదానం కు రూ.50,000 లు, శాశ్వత అభిషేకానికి రూ.2,116 లు, నిత్య గోత్ర నామానికి రూ.1,116 లు అందించారు. ఈ మొత్తాన్ని ఆలయ పర్యవేక్షణ అధికారి చల్లా శ్రీనివాస్ కు ఆదివారం అందజేశారు. విరాళం అందజేసిన దాతలకు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు. దాతలను త్రికోటేశ్వర ఆలయ ధర్మకర్త రామకృష్ణ కొండలరావు, ఆలయ ఈవో డి చంద్రశేఖర్ అభినందించారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సంజయ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు చింతిరాల మీరయ్య ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రావు కు ఆదివారం నివాళులర్పించారు. వారి విగ్రహానికి. ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. మీరయ్య మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల రిజర్వేషన్ ఫలాలు దక్కిన అంటే అవి బాబు జగజ్జీవన్ రావువల్లే అన్నారు. భారత రాజ్యాంగాన్ని రాసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అయితే ఆ రాజ్యాంగాన్ని పార్లమెంట్లో ప్రవేశపెట్టి బిల్లు పాస్ చేసిన వ్యక్తి బాబు జగజ్జీవన్ రావు అని పేర్కొన్నారు. ఆ బిల్లు పాస్ కాబట్టే బలహీన వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయి. అలాంటి గొప్ప వ్యక్తి. 119వ జయంతిని ఎమ్మార్పీఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు మహిళా కార్యకర్తలు మహిళా నాయకులు పాల్గొన్నారు.



## రానున్నది జగన్ ప్రభుత్వమే

### సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపా ముఖ్య నాయకుల సమావేశంలో నేతలు 'పిన్నెల్లి', సుధీర్‌భార్గవ్‌రెడ్డి, 'రేపాల'

**సత్తెనపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం జరిగింది. పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి, పార్టీ పరిశీలకులు రేపాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా నియోజకవర్గ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ పదవీకాలం ముగిసినందున వారిని డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డిఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో దుర్మార్గపు పాలన



కొనసాగుతోందని విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని ఈసారి జగన్ 2.0 కార్యకర్తలు చూస్తారని తెలియజేశారు. డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బెదిరించడం అక్రమ కేసుల్లో ఇరికించటం వంటివే గానీ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. పార్టీ కార్యకర్తలందరూ మనోధైర్యంతో కలిసి పని చేద్దామని, వచ్చేది జగన్ ప్రభుత్వమేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ, వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

## రాష్ట్రానికి దిక్సూచిగా సిఎం చంద్రబాబు నాయకత్వం

### -సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్సీ 'మర్రి'

**చిలకలూరిపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమం పట్ల అచంచల నిబద్ధతతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం రాష్ట్రానికి దిక్సూచిగా నిలుస్తోందని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు నేరుగా ఆర్థిక సహాయం అందిస్తూ వారి జీవితాల్లో నూతన ఆశలను నింపుతున్న ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న తన కట్టుబాటును మరోసారి చాటిచెప్పింద



న్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తూ సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం రోజురోజుకూ మరింత బలపడుతోందని ఆయన స్పష్టం చేశారు.

## తిమ్మాపురం వార్డు మెంబర్ మృతి

**యడ్లపాడు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీ 11వ వార్డు మాజీ మెంబర్ పుల్లగూర సుబ్బారావు (50) శనివారం రాత్రి కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆయన తన నివాసంలోనే తుదిశ్వాస విడిచారు. వృత్తిరీత్యా మోటర్ వెండింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగించే సుబ్బారావు, రాజకీయాల్లోనూ చురుగ్గా ఉండేవారు. ఆయన



తిమ్మాపురం 11వ వార్డు మెంబర్‌గా వరుసగా రెండు పర్యాయాలు ఎన్నికై 2026 ఏప్రిల్ రెండో తేదీ వరకు వార్డు ప్రజలకు సేవలందించారు. పలువురు పార్టీ నాయకులు తరలి వచ్చి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయనకు భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## వైకాపా పేరును 'మావిగన్'గా మార్చుకోండి రాష్ట్ర రాజధాని అమరావతి పేరు మారదు

### -నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం

**చిలకలూరిపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరు మావిగన్ గా మార్చుకోవాలని, రాజధాని అమరావతి పేరు మార్చడం కుదరదని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. చిలకలూరిపేట పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ సలహాలు ఇచ్చే బదులు వైస్సార్సీపీ పేరు మార్చుకోగలడేమో ఆలోచించాలని అన్నారు. అమరావతి బిల్ పార్లమెంట్ అమోదించే సరికి మతిభ్రమించిన జగన్ మావిగన్.. అంటూ అతితెలివి చూపిస్తున్నారని అన్నారు. మావిగన్ అంటున్న జగన్ గతంలో వైజాగ్ పైన కపట ప్రేమ చూపించేవారని ఆయన్ని అదే వైజాగ్ పిచ్చి ఆసుపత్రికి తరలించి బాగుచేయించాలని సజ్జలకు సూచించారు. వేడి పాలల్లో మూతి పెట్టిన పిల్లి మాదిరిగా అమరావతి విషయంలో మూతి కాల్చుకున్న పిల్లి చందంగా జగన్



పరిస్థితి తయారైంది అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతుడుని నవతరం పార్టీ నుండి వేడుకుంటున్నానని రావు సుబ్రహ్మణ్యం తెలిపారు.

## జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని, దిగంగత నేత బాబు జగ్జీవన్ రామ్ కు ఆదివారం వైకాపా పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



స్థానిక పల్నాడు రోడ్ లో గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. బాబు జగ్జీవన్ రామ్ స్వతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, భారత దేశానికి ఎక్కువ కాలం కేంద్ర మంత్రిగా పనిచేశారని వారి సేవలు మన దేశానికి ఎంతగానో దోహదపడ్డాయన్నారు. వారి ఆశయ సాధన లక్ష్యంగా వైఎస్ఆర్సిపి ముందుకు పోతుందన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్సీపి పార్టీకి దళిత బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యమని తెలియ జేశారు. జగ్జీవన్ రామ్ ప్రముఖంగా ఖిబాబూజీఖి అని పిలవబడే దళిత నాయకుడు అని ఆయన ఉప ప్రధానిగా కూడా పనిచేశారని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సీ నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఆలయ నిర్మాణం నిమిత్తం విరాళం అందజేత

**నరసరావుపేట, ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** మండలంలోని ఇసప్పాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీమహంకాళి అమ్మవారి ఆలయ నూతన నిర్మాణానికి నరసరావుపేట వాస్తవ్యులు,ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులుపిన్నెబోయిన రామయ్య - లక్ష్మి దంపతులు కుమారుడు నరేంద్ర - సాయి శ్రీదేవి దంపతులు రెండవ కుమారుడు రవితేజ ..2,00,016/ (రెండు లక్షల పదహారు రూపాయలు) అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ ఈవో నలబోతు మాధవి దేవికి అందించారు. ఈ సందర్భంగా ఈవో మాధవిదేవి మాట్లాడుతూ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చేందుకు భక్తులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండ్లమూరి చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## ఇంటింటికీ భాజపా జెండా కార్యక్రమం విజయవంతం

చిలకలూరిపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఇంటింటికి జెండా కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా 'మా ఇంటి పై బీజేపీ జెండా' ఎగురవేసి దేశం పట్ల, ధర్మం పట్ల తమకు చిత్తశుద్ధి ఉందని చిలకలూరిపేట బిజెపి నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త

## ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**వినుకొండ, ఏప్రిల్5, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధులు,మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ చీఫ్‌విప్‌కార్యాలయంలో డీసీసీబీ




ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నరసరావుపేట రోడ్డులో ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి జగ్జీవన్‌రామ్ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది : డీసీసీబీ మక్కెన

వినుకొండ,ఏప్రిల్5,ప్రభాతవార్త: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అన్నారు. ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పెదకంచర్ల గ్రామం ఉపాధ్యాయురాలుగా పని చేసిన పుట్టి శివకుమారి పదవీ విరమణ



సన్మాన కార్యక్రమం పట్టణంలోని గంగినేని ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఘనంగా జరిగింది. సభాధ్యక్షులుగా బెజవాడ వెంకట నాగేశ్వరరావు వ్యవహరించగా ముఖ్య అతిథిగా డీసీసీబీ బ్యాంక్ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. పూలమాలలు,శాలువాతో ఘనంగా సత్కరించి,సన్మానించారు. అనంతరం మక్కెన మాట్లాడుతూ నలభై మూడు సంవత్సరములు ఉపాధ్యాయురాలిగా శివకుమార్ టీచర్ అంకితభావంతో దృఢ సంకల్పంతో వినుకొండ నియోజకవర్గంలో వివిధ పాఠశాలల్లో పనిచేశారని అన్నారు. విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచడంలో పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడంలో శివకుమారి గుర్తింపు పొందారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ ఎంఈఓ సయ్యద్ జఫ్రుల్లా,శావల్యాపురం ఎంఈఓ ఎం.సాంబ శివరావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లగడపాటి వెంకట్రావు,కంభంపాడు సర్పంచి గంగినేని చంద్రశేఖర్,తెల్లబాడు సర్పంచ్ మల్లేశ్వరరావు,పెదకంచర్ల హై స్కూల్ హెచ్ఎం శ్రీరాములు నాయక్,రిటైర్డ్ ఎంఈఓ హరిప్రసాద్ రిటైర్డ్ హెచ్ఎం వరలక్ష్మి,పిఎస్ హెచ్ఎమ్స్ గంగవరపు వెంకాయమ్మ,కోటేశ్వరి, పద్మజ, గురవయ్య మాస్టారు,గంటా నాగేశ్వరరావు,రిటైర్డ్ హెచ్ఎం ఏ నాగేశ్వరావు,చంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ్రముట్ల గ్రామంలో ఉచిత మెగా వైద్యశిబిరం

**ఈపూరు,ఏప్రిల్5,ప్రభాతవార్త:** మండలంలోని కొండ్రముట్ల గ్రామంలోని ఆర్‌సిఎమ్ చర్చి ఆవరణలో యంగ్ స్టార్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినుకొండ సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ సేవా దృక్పథంతో గ్రామీణ ప్రాంత ప్రజల కోసం ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.



పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని కొనియాడారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ అన్నా మణికంఠ సురేష్,డాక్టర్ మృధుల తేజస్వి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దాదాపు 120 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులను ఫౌండేషన్ తరపున ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ గడిపూడి వేణుగోపాల్‌రావు,అంగలూరు సొసైటీ చైర్మన్ తిరుమలశెట్టి బాలయ్య, ఈపూరు సొసైటీ డైరెక్టర్ ఐనవోలు కోటేశ్వరరావు,మాజీ సర్పంచ్ రామకృష్ణ,ఫౌండేషన్ సభ్యులు అనిల్ రాజ్,వెంకట్రావు,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మయ్య స్టడీ సర్కిల్‌లో సివిల్స్ ఉచిత శిక్షణకు అభ్యర్థులు ఎంపిక

**నూజెండ్ల,ఏప్రిల్5,ప్రభాతవార్త:** మండలం లోని పిపిఆర్ ఎడ్యుకేషనల్ సిటీ,సీతారామపురం డాక్టర్ లక్ష్మయ్య విద్యాసంస్థల్లో,పార్డ్,సీబీఆర్ అకాడమీ డాక్టర్ లక్ష్మయ్య స్టడీ సర్కిల్




ఆధ్వర్యంలో పరీక్షలు,వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ లక్ష్మయ్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య మాట్లాడుతూ సంకల్పసిద్ధి పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు పి4 కార్యక్రమంలో భాగంగా 200 బంగారు కుటుంబాలకు మార్గదర్శకాలుగా బాధ్యత తీసుకొని వారిని ఉన్నత ఉద్యోగవంతులుగా చేయటమే లక్ష్యంగా బృహుత్ర కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. 20 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి సివిల్స్,గ్రూప్ 1,గ్రూప్ 2 ఉద్యోగాలు సాధించటమే లక్ష్యంగా నిర్ణయించుకున్న 200 మంది యువతీ,యువకులకు కేతన కొండలోని సిబీఆర్ అకాడమీ,పారా అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (పార్డ్) వెంకటపతి విద్యాదీవెన,డాక్టర్ లక్ష్మయ్య స్టడీ సర్కిల్ సంయుక్తంగా శిక్షణ,భోజన వసతి కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్డ్ చైర్మన్ భాగవతుల రవికుమార్, ప్రధాన కార్యదర్శి చెన్ను రమేష్, హైకోర్టు అడ్వకేట్ వట్టికొండ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**అచ్చంపేట ఏప్రిల్ 5, (ప్రభాతవార్త):** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ రాజనీతిజ్ఞుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని ఏప్రిల్ 5వ తేదీ ఆదివారం అచ్చంపేట మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో నాయకులు మాట్లాడుతూ, బీహార్



రాష్ట్రానికి చెందిన వెనుకబడిన వర్గాల నుండి ఎదిగిన జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో సుమారు నాలుగు దశాబ్దాల పాటు వివిధ కీలక పదవులు నిర్వహించారని గుర్తు చేశారు. దేశానికి ఉప ప్రధానిగా సేవలందిస్తూ, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేసి, బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి అపూర్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ చిలకా చంద్రయ్య, టౌన్ అధ్యక్షుడు షేక్ కమల్ సైదా, జిల్లా నాయకులు ఎక్కిరాల మురళి, పున్నారావు, కొమరాల రమేష్, మాజీ సర్పంచ్ కంబాల వీరబాబు, షేక్ జానీ, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ తిమోతి, అమ్మన్న, నాగుల్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

**పెదకూరపాడు, ఏప్రిల్ 5, (ప్రభాతవార్త):** సకల మనవాలి రక్షణకై క్రీస్తు సిలువలో మరణించి మూడవరోజు పునరుద్దాముడై తిరిగి లేచాడని సెయింట్సరీ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ రాజశేఖర్ అన్నారు. తెల్లవారుజామునే మద్ద లేని మరియ దేవుని రాకకై సమాధి వద్ద ఎదురుచూస్తూ నిలబడి ఉందని ఆయన అన్నారు. ఒక వెలుగు వచ్చి సమాధిలో ఉన్న బండరాయి తొలగిపోయి నజరేయుడైన యేసు దివ్య రూపముతో బయటికి వచ్చారని ఆయన అన్నారు. మరణమును జయించి తిరిగి లేచిన ఏసు సజీవుడని అన్నారు. భక్తిశ్రద్ధలతో ప్రార్థన చేశారు. మండలం మొత్తం ఈస్టర్ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



## బాబు జగ్జీవన్ రామ్ సేవలు స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** సంఘ సంస్కర్త, అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో ఎంతో కీలకపాత్ర పోషించి, సమానత్వం, న్యాయం కోసం



మహనీయులు, మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ సేవలు స్ఫూర్తిదాయకం అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. ఆదివారం జగజ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా స్థానిక పార్కు సెంటర్లోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిరంతరం పోరాడిన నేత జగజ్జీవన్‌రామ్ అని గుర్తు చేశారు. విద్య, ఉపాధి, సామాజిక హక్కుల కోసం కృషి చేసిన దార్శనికుడిగా ఆయన అందించిన సేవలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీస్తు చూపిన ప్రేమ,కరుణ మార్గంలో పయనిద్దాం

### ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు నియోజకవర్గ ప్రజలకు మరియు క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ పండుగ (క్రీస్తు పునరుత్థాన చిహ్నమైతే, ఆయన పునరుత్థానం మానవాళికి ఒక గొప్ప నిరీక్షణను, కొత్త ఆశను ప్రసాదించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సమాజంలో కక్షలు, కార్పణ్యాలు వీడి అందరూ ప్రేమతో,



పండుగ) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం సమాధుల తోటలో పర్యటించి జీసస్ కి ప్రత్యేకమైన ప్రార్థనలు చేయడం జరిగింది ఏసుక్రీస్తు త్యాగాన్ని, పునరుత్థాన సందేశాన్ని కొనియాడుతూ ఎమ్మెల్యే మాట్లాడుతూ. మానవాళి పాప విముక్తి కోసం తనను తాను బలి ఇచ్చుకున్న కరుణామయుడు ఏసుక్రీస్తు, మరణాన్ని జయించి తిరిగి లేచిన రోజే ఈ ఈస్టర్ పండుగ. ఇది చెడుపై మంచి సాధించిన విజయానికి, ద్వేషంపై ప్రేమ సాధించిన గెలుపునకు నిదర్శనం.లోక రక్షకుడైన ఏసుక్రీస్తు చూపిన శాంతి, ఓర్పు, మరియు క్షమాగుణం నేటి సమాజానికి ఎంతో ఆవశ్యకం. క్రీస్తు సిలువ మరణం త్యాగానికి సోదరభావంతో మెలగడమే క్రీస్తుకు మనం ఇచ్చే నిజమైన గౌరవమని నియోజకవర్గంలోని క్రైస్తవ కుటుంబాలన్నీ క్రీస్తు ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన ధర్మ మార్గంలో నడవాలని, పేదలకు సాయం చేస్తూ సన్మార్గంలో పయనించాలని డాక్టర్ చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాధుల తోటలో వారి పోరియోద్దులకి ప్రత్యేకమైన ప్రార్థన చేస్తూ పెద్దత్తైన జనం తరలివచ్చారు పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న ద్విచక్ర వాహనం,ఒకరు మృతి

**నరసరావుపేట క్రైమ్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని కేసానుపల్లి గ్రామ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామీణ ఎస్సై చల్లా కిషోర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నరసరావుపేట పట్టణంలోని బరంపేటకు చెందిన తెల్లగోర్ల చందు (25) ఒక ప్రైవేటు హాస్పిటల్లో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్నారు. చందు ఆదివారం చిలకలూరిపేట నుండి నరసరావుపేట వస్తున్న క్రమంలో కేసానుపల్లి వద్దకు రాగానే బైకుని నియంత్రణ చేయలేక ముందు వెళ్తున్న కారుని ఢీ కొట్టాడు. ఈ ఘటనలో చందు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్లా కిషోర్ తెలిపారు.

## అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ సిఎం చంద్రబాబు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అని, డెవలప్ మెంట్ అన్న పదం గుర్తుకొచ్చిన ప్రతిసారి తెలుగుప్రజలకు, దేశ రాజకీయాలకు ముందుగా స్ఫురించే వ్యక్తి సిఎం చంద్రబాబు మాత్రమేనని ఎమ్మెల్యే ప్రత్తిపాటి



పుల్లారావు స్పష్టంచేశారు.పలు గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. తొలుత నాదెండ్ల మండలం బుక్కాపురంలో రూ.12 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు, గొరిజవోలు ఎస్సీ కాలనీలో రూ.12 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డుకు, జంగాలపల్లి గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో చేపట్టిన కల్వర్టు నిర్మాణానికి ఆయా గ్రామాల ప్రజలతో కలిసి ఆయన భూమిపూజ చేశారు.

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో రోడ్డపై గుంతల్ని కూడా పూడ్చించుకోలేకపోయామన్న వేదన ప్రజలకు ఉండేదని, నేడు మాకు, మా గ్రామానికి ఇది కావాలి.. అని అడగడమే ఆలస్యం చకచకా పనులు పూర్తవుతున్నాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. తాము కోరే అభివృద్ధి పనులతో పాటు. కోరకుండానే సంక్షేమ పథకాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు తమ విశ్వాసం ఉంచాలన్నారు. తమ చుట్టూ సమస్యలు, ఇబ్బందులుంటే ప్రజలు సంతోషంగా ఉండలేరని, ఈ వాస్తవం గ్రహించే కూటమిప్రభుత్వం ముందుచూపుతో పనిచేస్తోందన్నారు.

కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, దగ్గుమల్లి సాంబశివరావు, టీడీపీ బుక్కాపురం నేతలు పార్టీ ప్రెసిడెంట్ సుజాత రావు, ఆంజనేయులు, రామారావు, సుభాని, గెరా అశోక్, గురిజవోలు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పోపూరి మస్తాన్ రావు, స్వాములు, వేముల నాగేశ్వరరావు, అదం, విజయ్, పుల్లయ్య, జంగాలపల్లి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ సౌరెడ్డి, లక్ష్మీ రెడ్డి, కొండలు, లుర్దు రెడ్డి, వెన్నం వెంకట రామిరెడ్డి, భవనం శ్రీనివాస రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

**సత్తెనపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం దేశ తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజ్ పాల్ మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ క్యాబినెట్‌లో కార్మిక శాఖ మంత్రిగా ఉండి కార్మికుల సంక్షేమం కోసం పేద బడుగు వర్గాల సంక్షేమం కోసం నిరంతరం తపించిన మహా గొప్ప దేశభక్తుడు అని అన్నారు. ఈ దేశానికి ఉప ప్రధానిగా కూడా తన సేవలను అందించిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్



రామ్ అన్నారు. ఆయన కాలంలో ఎస్సీ ఎస్టీ మైనారిటీ పేద వర్గాల వారికి ప్రత్యేక వసతులను కల్పించి చట్టాల ద్వారా అనేక అవకాశాలు కల్పించి వారి ఉన్నతికి పాటుపడ్డారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ బాషా ,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు శంకర్రావు , సేవా దళ్ నియోజకవర్గ కన్వీనర్ సిద్ధల మోహన్ రావు,మైనారిటీ సెల్ నాయకులు షేక్ హైదర్ ఆలీ , గుజ్జర్లపూడి అబ్రహం ,పోతల సంగీతరావు,దళిత మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోరబండ ఆంథోని ,అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు జిల్లెళ్ల పాల్‌రాజు, కార్యాలయ కార్యదర్శి జెట్టి శేఖర్, మెకానిక్ శివ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజధాని అమరావతితోనే ప్రగతి : నాగోతు సౌరయ్య

**నకరికల్లు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** మన రాజధాని మన అమరావతి కి చట్టబద్ధత చేస్తూ పార్లమెంటు ఉభయసభలు ఇటీవల బిల్లు ఆమోదించడం ఆంధ్ర రాష్ట్రానికి ఒక పండుగ రోజు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య అన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి తోనే ప్రగతి సాధ్యమవుతుందని తెలిపారు. వైయస్సార్సీపి ఆడుతున్న మూడుముక్కలాటకు చట్టబద్ధతతో ఫుల్ స్టాప్ పడిందన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో మాట్లాడారు.ఈ పండుగను



గ్రామ గ్రామాన రాష్ట్రవ్యాప్తంగా జరుపుకోవడం సంతోషం అన్నారు. ప్రతి ఒక్కరూ నచ్చిన రీతిలో రాజధాని సంబరాలు జరుపు కునే సమయం ఇది అమరావతి బిల్లు ఆమోదం తెలిపిన ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీకి, ఇతర రాజకీయ పార్టీల పార్లమెంటు సభ్యులకు, కేంద్ర మంత్రులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలపటం అందరి బాధ్యత అన్నారు.మన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు కూడా రాజధాని శంకు స్థాపన చేసిన ఉద్దండరాయునిపాలెం వెళ్లి రాజధాని సంబరాల్లో పాల్గొనడం జరిగిందని గుర్తు చేశారు. అమరావతి అంటే తెలుగు ప్రజలందరికీ ఒక సెంటి మెంటు అని పేర్కొన్నారు. అనురావతి రాజధాని అని పలకడం కూడా ఇష్టం లేని జగన్ ఐదేళ్లపాటు రాజధాని లేకుండా మూడు రాజధానుల మూడుముక్కలాటా ఆడి ఇప్పుడు మరో మావిగన్ అంటూ మరో నాటకం మొదలుపెట్టాడని విమర్శించారు.అమరావతి పట్ల జగన్ కి ఉన్న ద్వేషం మరోసారి ప్రజలు చూశారు. అమ రావతి పేరు పలకడానికి ఇష్టం లేక వింతగా మావి గన్ అని కొత్త పేరు పెట్టాడు. మా రాజధాని అమరావతి అని ప్రతి ఒక్కరిలో కలిగే విధంగా ఊరూ ఊర పండుగలు జరుపుకోవటం సంతోషం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం కొరకు తెలుగుదేశం పార్టీ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య పేర్కొన్నారు.

## ఘనంగా ఈస్టర్‌డే వేడుకలు

**కారంపూడి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** ఈస్టర్ పండుగ వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా జరిగాయి. యేసుక్రీస్తు సిలువలో చనిపోయి, సమాధి చేయబడి, మూడోరోజు సజీవుడై తిరిగి లేచాడని క్రైస్తవుల నమ్మకం. పాపులను రక్షించేందుకు యేసుక్రీస్తు జన్మించాడని, పలువురు పాస్టర్లు అన్నారు. మండలంలోని గ్రామాల్లో క్రైస్తవుల సమాధులను శుభ్రపరచి



కొవ్వొత్తులు వెలిగించారు. చనిపోయిన తమ పూర్వీకులు కూడా యేసు రెండవ రాకడలో తిరిగి లేపబడతారని నమ్మకం. ఈస్టర్ పండుగను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒప్పిచర్ల గ్రామంలోని సెయింట్ పీటర్స్ లూథరన్ దేవాలయంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ శాంతారావు మాట్లాడుతూ తెల్లవారుజామున మూడు గంటలకు లేచి సమాధుల దగ్గరకు వెళ్లి ప్రజలందరూ వారివారి పితరులను స్మరించుకుంటూ కొవ్వొత్తులు వెలిగించి, క్రీస్తు నేడు లేచెను హల్లెలూయ అని ప్రార్థన చేస్తారని, తిరిగి దేవాలయంలోకి వచ్చి యేసు ప్రభువు తిరిగి లేచిన రోజు ఈస్టర్ అని, ఈ ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని పాస్టర్ శాంతారావు తెలిపారు.

## సత్తెనపల్లిలో రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్

**సత్తెనపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు.నేర ప్రవృత్తిని వీడి సత్ప్రవర్తనతో మెలగాలని, చట్టవ్యతిరేక పనులకు దూరంగా ఉంటూ మంచి పౌరులుగా జీవించాలని సూచించారు. పాత పద్ధతి మార్చుకో కుండా గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించా రు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.



## తెలుగు జాతి ఆత్మగౌరవం రాజధాని అమరావతి

### ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** తెలుగు జాతి ఆత్మగౌరవం రాజధాని అమరావతి అని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి కల సాకారం అయ్యేలా కృషి చేసిన దేశ ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి



నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ మహిళలు చిత్రాలతో రంగవల్లులను తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని రంగవల్లులను అద్భుతంగా తీర్చిదిద్దిన మహిళలను అభినందించి మాట్లాడారు. అమరావతిని రాజధానిగా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ మూడు రాజధానుల పేరిట ప్రజలను మోసం చేసిందన్నారు. అమరావతి రాజధాని కావడం వలన ఎన్నో పరిశ్రమలు వస్తాయని, లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా రాజధానిని మార్చడానికి వీలు లేకుండా చట్టబద్ధమైన హోదాను కల్పించారన్నారు. అమరావతి రైతుల త్యాగానికి ఇది చారిత్రక విజయమన్నారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వమే బాబూ జగజ్జీవన్‌రామ్ ఊపిరి

**విజయపురిసౌత్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** అంటరానితన నిర్మూలన కోసం, పీడిత, తాడిత ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం బాబూ జగజ్జీవన్‌రామ్ సామాజిక సమానత్వమే ఊపిరిగా జీవించారన్నారు మీసాల దానియేలు. ఆదివారం భారతదేశ ఉప ప్రధాని డా॥ బాబూ జగజ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా విజయపురిసౌత్‌లోని అంబేద్కర్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికై ఎన్నో పోరాటాలు చేసిన సంఘ సంస్కర్త జగజ్జీవన్‌రామ్ అని కొనియాడారు. ఆనాడు చదువుకు దూరమై దర్భర జీవితానిజ్ఞ గడుపుతున్న హరిజన, గిరిజన, నిమ్నజాతుల వారి కోసం తన జీవిత పర్యంతం కృషి చేసిన మహానుభావుడు జగజ్జీవన్‌రామ్ అన్నారు. తన జీవితంలో ఎదురైన అవమానాలను,



ఆటంకాలను విజయాలుగా మలుచుకున్న గొప్ప దేశభక్తుడు జగజ్జీవన్‌రామ్ అని పేర్కొన్నారు. ఆయన నడచిన బాట, అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాల స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, మన్నేపల్లి రామాంజనేయులు, సత్తిబాబు, మానవ సేవ సహాయ సమితి అధ్యక్షులు పలుకూరి జోసెఫ్‌బాబు, బీర్నెడి కుమార్, కోట హనోకు, బీర్నెడి నాగేశ్వరరావు, సిద్ధాల దానియేలు, ఎల్.సాగర్‌బాబు, యలమంద, మీసాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో డార్మిటరి నిర్మాణ పనులు పరిశీలన

**వత్సవాయి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** వత్సవాయి లోని గురుకుల పాఠశాల పై డార్మటరి నిర్మాణాన్ని గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు చిరుమామిళ్ల రాంబాబు ఆర్థిక సహకారంతో చేపట్టి స్వయంగా నిర్మాణ పర్యవేక్షణ చేశారు. ఈ గురుకుల పాఠశాలలో 240 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో 5,9,10 తరగతుల విద్యార్థులు సుమారు 100 మంది పడుకోవడానికి వసతి లేక తరగతి గదిలోని పాఠశాల వేళల్లో తరగతి గదిగాను రాత్రి వేళల్లో పడక గదిగాను ఉపయోగించుకుంటున్నారు. తరగతి గదుల్ని పడకగదులుగా ఉపయోగించుకుంటూ అనునిత్యం ఇబ్బందులు పడుతున్న ఈ విద్యార్థుల ఇబ్బందులను చూసి చలించిన గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు చిరుమామిళ్ల రాంబాబు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మరుగుదొడ్లతో కలిపి డార్మటరి నిర్మాణానికి నిర్ణయం తీసుకొనగా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య గత నెలలో శంకుస్థాపన చేశారు. శరవేగంగా జరుగుతున్న ఈ నిర్మాణ పనులను డార్మటరీ దాత, ప్రవాస భారతీయులు చిరుమామిళ్ల రాంబాబు పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ఈ నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జరినా, కొంగర వెంకటేశ్వరరావు గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

## వైకాపా రేపల్లె ఇంచార్జి పీటా మోహన్ కృష్ణ

**చెరుకుపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** రానున్న ప్రతి ఎన్నికల్లో పార్టీ విజయమే ధ్యేయంగా పనిచేసేందుకు కలిసికట్టుగా కృషి చేస్తామని రేపల్లె నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ పీటా నాగమోహన్ కృష్ణ అన్నారు. నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఈవూరి గణేష్ ను ఆదివారం గుల్లపల్లిలోని ఆయన నివాసంలో మోహన్ కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కోసం, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు నడవడమే తమ ధ్యేయం అని ఆయన అన్నారు.



# తిరుమల పవిత్రతను కాపాడండి

## -వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి

**పెనమలూరు ఏప్రిల్5,ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానంలో అసలు జరగనటువంటి అపచారాలను కేవలం ఏ.పి మాజీముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి క్రైస్తవమతాన్ని అనుసరిస్తారనే ఒకేఒక్క కారణంతో ఆయనమీద నిందలు వెయ్యాలని కూటమిప్రభుత్వం కుట్రచేస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి తెలిపారు. శనివారం కానూరుగ్రామంలోని శ్రీలక్ష్మీతిరుపతమ్మతల్లి దేవస్థానం



నందు ప్రత్యేకపూజలు నిర్వహించి వైకాపా పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ ఆదేశాల మేరకు తిరుమల పవిత్రతను కాపాడేదిశగా బి.ఆర్.నాయుడుని వెంటనే ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లడ్డూవిషయంలో ఎటువంటి కల్తీ జరగకపోయిన లడ్డూ పవిత్రతని దెబ్బతీసేవిధంగా జంతు అవశేషాలు కలిసాయని కల్తీ జరిగిందని పదే పదే చెప్తూ రాజకీయ లబ్దికోసం సాక్ష్యాత్తు శ్రీవెంకటేశ్వరస్వామిని కూడా వదలనటువంటి కూటమిప్రభుత్వం అని మండిపడ్డారు. జూన్12చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారంచేసి,13న తిరుపతి వెంకన్నస్వామి దర్శనం చేసుకొని మీడియాతో మాట్లాడుతూ ఇక్కడ నుండే ప్రక్షాళన మొదలుపెట్టబోతున్నాం అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారన్నారు. జూన్16న టిటిడీఈఓగా శ్యామలరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసి మరునాడే నెయ్యి శాంపిల్స్ కలెక్ట్‌చేసి ల్యాబ్‌కు పంపించడం జూలై23వ ల్యాబ్ రిపోర్ట్స్ వచ్చాయని అంతా ప్రణాళిక అమలు పరచారని తెలిపారు. బి.ఆర్.నాయుడు పవిత్రమైన టిటిడి ఛైర్మన్ హోదాలో ఉండి వివాహేతరసంబంధాలు నడపడం అపచారం కాదా అని ప్రశ్నించారు. బి.ఆర్.నాయుడు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కేవలం దోచుకో పంచుకో తీసుకో అనే విధానంలో ఉన్నా బి.ఆర్.నాయుడిని పదవి నుండి తొలగించడానికి ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. యనమలకుదురు రామలింగేశ్వరస్వామి ఆలయంలో హుండీ చోరీ జరిగి 40రోజులు గడుస్తున్నా శాశనసభ్యుడు నోరు విప్పడంలేదన్నారు. ఏమి చర్యలు తీసుకున్నారనేది భక్తులకు తెలియకుండా ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారని ప్రశ్నించారు. 50లక్షలకు పైగా ఆదాయం ఉన్న దేవస్థానంనకు ఎందుకు ఆలయ నిర్వహణ కమిటీ వెయ్యడంలేదు, చిన్న ఆలయాలకు సైతం బోర్డుసభ్యులను నియమించుకొని పారదర్శకంగా సేవలు నిర్వహిస్తున్నారని ఆలయానికి కమిటీని నియమించే బాధ్యత శాశనసభ్యుడికి ఉందా లేదా అని ప్రశ్నించారు. తక్షణమే బి.ఆర్.నాయుడిని పదవి నుండి తొలగించాలని, రామలింగేశ్వరస్వామి ఆలయంలో జరిగిన అపచారాలను బహిర్గతం చేసితప్పు చేసినవారిని చట్టపరంగా శిక్షించి, సంఘటనపై శాశనసభ్యుడు స్పందించి భక్తులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మాదుశ్రీహరిరాణి, బాకీబాబు, మైనార్టీనాయకులు మహ్మద్ సిద్ధిక్, ప్రతివాద రాఘవరావు, ఈదారాజేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**రేపల్లె, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, ప్రముఖ రాజకీయవేత్త బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ అన్నారు. ఆదివారం దివంగత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రేపల్లె బస్టాండ్ సెంటరులోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు చెందిన జగ్జీవన్‌రామ్ రాజకీయవేత్తగా రాణిస్తూ 40 ఏళ్ళ రాజకీయ ప్రస్థానంలో మంత్రి పదవులతో పాటు ఉప ప్రధానిగా భారతదేశం అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. 1935 సంవత్సరంలో అంటరాని వారికి సమానత్వం కోసం ఆలిండియా డిప్రెస్ట్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించారన్నారు. 1937 సంవత్సరంలో బీహార్ రాష్ట్రం నుంచి శాసనసభకు ఎన్నికై గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని చెప్పారు. దేశంలోనే మొదటి క్యాబినెట్ కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన ఘనత బాబు జగ్జీవన్‌రామ్‌కే దక్కిందని నాగమోహన్‌కృష్ణ



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కరేటి శేషగిరిరావు, యార్లగడ్డ మదన్‌మోహన్ మాలవ్య, బండ్రెడ్డి ఉమారాణి, చిమటా బాలాజీ, కె.రత్నాకర్, కె.వెంకటకృష్ణారెడ్డి, ఎల్.బాపనయ్య, ఇలియాకత్ భాషా, వీసం నాగలక్ష్మి, ఎం.నిత్య, ఎ.ప్రదీప్, సిహెచ్. నాగలక్ష్మి, బాబూరావు, రవిబాబు, షేక్ ఖుద్దూస్, వసంతరావు, గోపి, పి.రమేష్, శివ, ఎల్.నాగరాజు, రఫీ, అమీన్, నరేంద్ర, పార్థు, శేషు, కాలేషా, దాసు, పట్టెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ రాజకీయ జీవితం ఆదర్శనీయం

రేపల్లె, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా, మంత్రిగా, ఉప ప్రధానిగా దేశ ప్రజలకు సేవ చేసిన బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు అభినందనీయమని ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ వేత్త మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం బాబూ జగ్జీవన్‌రామ్ 119వ జయంతి సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో హరిత విప్లవం, వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో ప్రధాన పాత్రను పోషించారని చెప్పారు. 1974లో కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆహార సంక్షోభాన్ని నివారించారని ఆయన గుర్తు చేశారు. కార్మిక, కమ్యూనికేషన్, రవాణా, రైల్వే, కార్మిక, ఉ



పాధి, పునరావాసం, ఆహార, వ్యవసాయ, నీటిపారుదల, రక్షణ శాఖల కేంద్ర మంత్రిగా బాబూ జగ్జీవన్‌రామ్ పనిచేశారని శ్రీనివాసరావు వివరించారు. 1979 జనవరి 24 నుండి జూలై 28వ తేదీ వరకు ఉపప్రధానిగా భారతదేశానికి సేవలు అందించారని చెప్పారు. భారత దేశంలో సుదీర్ఘకాలం క్యాబినెట్ మంత్రిగా పనిచేసిన జగ్జీవన్‌రామ్ రికార్డు సృష్టించడం ప్రశంసనీయమన్నారు. అప్పటి జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వంలో చిన్న వయసులోని జగ్జీవన్‌రామ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం విశేషమన్నారు. 1971లో ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ శాఖ మంత్రిగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సహకారం అందించారని చెప్పారు. అంటరానితన నిర్మూలన కోసం తనవంతు కృషి చేశారని తెలిపారు. జగ్జీవన్‌రామ్ రాజకీయ జీవితం ఆదర్శనీయమని మోపిదేవి శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గన్నేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గడ్డి కృష్ణారెడ్డి

**ఎ కొండూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే వెంకట నారాయణ ప్రసాద్ జన్మదిన సెలబ్రేషన్స్ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామ పురప్రముఖులు టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతులు గన్నే వెంకట నారాయణ ప్రసాద్‌ను విజయవాడలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సిఎం చంద్రబాబు, జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటి విద్యామంత్రి నారా లోకేష్‌బాబుల ఆశీస్సులతో నిండు నూరేళ్ల జీవించి మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేయాలని గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దీవించారు ఆకాంక్షించారు. కేక్ కట్ చేశారు.

# బాబూ జగజ్జీవన్‌రామ్ ఆశయాలే స్ఫూర్తిదాయకం

## నివాళులర్పించిన బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

**బాపట్ల,ఏప్రిల్5, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశం గర్వించదగ్గ మహనీయుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్ అని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ కొనియాడారు. బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక వివక్షను ఎదుర్కొని, మొక్కవోని దీక్షతో ఉన్నత విద్యావంతుడిగా ఎదిగి, సామాజిక సమానత్వం కోసం బాబూజీ చేసిన పోరాటం నేటి



యువతకు ఆదర్శప్రాయ మన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. అంటరానితన నిర్మూలనకు ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయ మన్నారు. భారత రాజకీయాల్లో సుదీర్ఘకాలం పనిచేసిన జగజ్జీవన్‌రామ్.. రక్షణ, వ్యవసాయ, కార్మిక శాఖల మంత్రిగా, ఉప ప్రధానిగా విశిష్ట సేవలందించారని గుర్తుచేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన సమతామూర్తి ఆశయాల సాధనకు కృషి చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఇన్‌స్పెక్టర్ బి.నారాయణ, ఆర్ఎస్ఐ శ్రీనివాస్, సీసీ హరికృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు పై విశ్వాసం ఉంచాలి

**రేపల్లె, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** కరుణామయుడైన ఏసుక్రీస్తుపై ప్రతి ఒక్కరూ విశ్వాసం ఉంచాలని ఇండియన్ రూరల్ ఇవాంజలికల్ ఫెలోషిప్ సంస్థ బిషప్ డాక్టర్ ఇమ్మానియేల్ రెబ్బా పిలుపునిచ్చారు. ఆదివారం రేపల్లె పట్టణంలోని ఐఆర్ఇఎఫ్ చర్చిలో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లార్డ్ జీసస్ పునరుత్థానానికి సంబంధించిన రోజును ఈస్టర్ పండుగగా ప్రతి ఒక్కరూ భక్తి, శ్రద్ధలతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఏసు క్రీస్తు పునరుత్థానం క్రైస్తవ చరిత్రలో కీలకమైన సంఘటనగా నిలిచిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులకు గొప్ప ప్రాముఖ్యత కలిగిన వేడుకగా ఈస్టర్‌డే నిలిచిందని ఇమ్మానియేల్ రెబ్బా వివరించారు. ఏసు క్రీస్తు పునరుత్థానం క్రైస్తవుల ప్రగాఢ విశ్వాసానికి మూలస్తంభంగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఆధ్యాత్మిక ప్రసంగం భక్తి భావాన్ని పెంపొందించింది.

**ఈస్టర్‌డే వేడుకలు..**

పట్టణంలోని పలు చర్చిలలో జరిగిన ఈస్టర్ ప్రార్ధన కార్యక్రమాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ, గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసు క్రీస్తు పునరుత్థానంతో లోకానికి నూతన వెలుగు ప్రసాదించిన రోజుగా ఈస్టర్ డే నిలుస్తుందని ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ వేత్త మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. క్రైస్తవ సోదరులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని పేటేరు, పెనుమూడి, కారుమూరు, ఉప్పూడి, రాజుకాల్వ, తుమ్మల, చోడాయపాలెం, నల్లూరుపాలెం తదితర గ్రామాలలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.



## సమసమాజ స్థాపనకు

# బాబు జగ్జీవన్ రామ్ కృషి స్ఫూర్తిదాయకం

**కర్లపాలెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** సమసమాజ స్థాపన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ కొనియాడారు. ఆదివారం



కర్లపాలెంలోని పార్టీ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాజీతో పాటు ఆట్ల బాల శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం జగజ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పటాన్ అహ్మద్ భాషా, పిట్ల వసంత రెడ్డి, చిలకల సురేంద్ర, పిట్టు తిరుమలరెడ్డి, కుమ్మరి కుంట దాస్, రామరాజు, కట్ట సుజాత, కరిముల్లా ఖాన్, అంగిరేకుల ఏడుకొండలు, ఖాజా మొహిద్దీన్, బైక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తలరక్ష మాత్రమే కాదు.. ప్రాణరక్ష!

**కర్లపాలెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, వాహనదారులలో భద్రతా స్పృహ కల్పించేందుకు కర్లపాలెం పోలీసులు నడుం బిగించారు. ఎస్సై రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం కర్లపాలెం సెంటర్‌లో శిరో రక్ష-ప్రాణ రక్ష పేరుతో చేపట్టిన అవగాహన కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్



ధరించడాన్ని కేవలం జరిమానాల నుంచి తప్పించుకునే సాధనంగా భావించవద్దని, అది తమ ప్రాణాలను కాపాడే కవచమని స్పష్టం చేశారు. "హెల్మెట్ ఒక్కటే తలరక్ష కాదు.. అది కుటుంబానికి ప్రాణరక్ష. ఒక్క నిమిషం నిర్లక్ష్యం మొత్తం కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది" అని ఆయన హెచ్చరించారు. ప్రమాదాల బారిన పడి యువత ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా యువతను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ చట్టాల ఆవశ్యకతను వివరించేందుకు పోలీసులు మైక్ అనౌన్స్‌మెంట్లతో ఊరంతా కలియదిరిగారు. హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను, ప్రమాదాల తీవ్రతను కళ్లకు కట్టినట్లు వివరిస్తూ ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. భవిష్యత్తులోనూ ట్రాఫిక్ నిబంధనల పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే, అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని ఎస్సై రవీంద్ర తెలిపారు.

## భట్టిప్రోలులో

# జగ్జీవన్‌రామ్ జయంతి

**భట్టి ప్రోలు(రేపల్లె), ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మండలంలోని వెల్లటూరు ఉత్తర దళితవాడలో ఆదివారం బాబూ జగ్జీవన్‌రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భట్టి ప్రోలు రైల్వే గేట్ వద్ద నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తొలుత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి ర్యాలీగా వెల్లటూరుకు చేరి అక్కడ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గం సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ మాజీ

ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమన్నారు. ఎన్నెన్నో కేంద్ర మంత్రి పదవులకు వన్నెతెచ్చిన జగ్జీవనర్‌రామ్ భారత ఉప ప్రధానిగా విశేషమైన సేవలు అందించారని అశోక్‌బాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భట్టి ప్రోలు ఎంపిపి దావూరి



వెంకట లలితా మల్లేశ్వరరావు, కొతరపు పద్మావతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో..**

పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన బాబూ జగ్జీవన్‌రామ్ చిరస్మరణీయులని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. భట్టి ప్రోలు బాలశౌరి కాలనీలో 119వ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తూనుగుంట్ల సాయిబాబా మాట్లాడుతూ 30 సంవత్సరాల పాటు కేంద్ర మంత్రిగా ఎన్నో శాఖలను జగ్జీవన్‌రామ్ సమర్థవంతంగా నిర్వహించారని వెల్లడించారు. భారత ఉప ప్రధాని స్థాయి వరకు ప్రజలకు సేవ చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. భట్టి ప్రోలు మండల రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజల సంక్షేమం కోసం జగ్జీవన్‌రామ్ పనిచేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌వో కాళీకృష్ణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్ సేవలు ప్రశంసనీయం

**రేపల్లె, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** భారత ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోవడం ప్రశంసనీయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు తెలుగుదేశం పార్టీ రేపల్లె నియోజకవర్గ సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహం ఎదురుగా ఉన్న బాబూ జగేజవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ఎన్నో మంత్రి పదవులను పొంది తుదకు ఉప ప్రధానిగా గుర్తింపు తెచ్చుకోవడం దేశ ప్రజలకు గర్వకారణమన్నారు. సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అవగాహన కలిగిన బాబూ జగ్జీవన్‌రామ్ ప్రజల సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా పనిచేశారని శివప్రసాద్ వెల్లడించారు. ఈ



కార్యక్రమంలో రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకా పూర్ణచంద్రరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రేపల్లె తహశీల్దార్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం

**రేపల్లె, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** రేపల్లె పట్టణానికి చెందిన మద్దుల ఏసుకుమారి పురిటి నొప్పులతో బాధపడుతుండటంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు బంధువులు తరలించారు. హిమోగ్లోబిన్ స్థాయి తక్కువగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకు వెళ్ళాల్సిందిగా వైద్యులు సూచించారు. ఆదివారం 108 అంబులెన్స్‌లో తెనాలికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యలోనే అంబులెన్స్‌లో మగ శిశువుకు జన్మనిచ్చింది. ఏసుకుమారి, శిశువు క్షేమంగా ఉండటంతో బంధువులు ఊపిరిపీల్చుకున్నారు. అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించడంతో ఇఎంటి కేసన మహేష్‌బాబు, బడుగు శ్రీనివాస్‌లను డిఎం వెంకటేశ్వరరావు, ఓఇ ఆర్.వెంకట మారుతి కుమార్ అభినందించారు.

# పేదలకు మంచి వైద్య సేవల ద్వారానే వైద్యునికి తగిన గుర్తింపు : డాక్టర్ ఆదమ్ ఖాన్

**చెరుకుపల్లి ,ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** పేదవారికి ఎల్లప్పుడూ తగినంతగా వైద్య సేవలు అందించడం ద్వారా సమాజంలో వైద్యుడికి తగిన గుర్తింపు లభిస్తుందని ప్రముఖ వైద్యులు ఆదమ్ ఖాన్



అన్నారు. చెరుకుపల్లిలోని సిరి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్త బ్రాంచ్ ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమానికి వైద్యశాల అడ్మినిస్ట్రేటర్ కాటూరి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఆదమ్ ఖాన్ మాట్లాడుతూ 70 సంవత్సరాల క్రితం డాక్టర్ ఖాదర్ ఖాన్ గారు గ్రామం చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ని పేదలకు సేవ చేయాలని ఉద్దేశంతో ఇక్కడ వైద్యశాలను ప్రారంభించి ఎంతోమందికి సేవా దృక్పథ స్ఫూర్తితో వైద్య సేవలు అందించారన్నారు. లాభాపేక్షతో కాకుండా వృత్తిపట్ల గౌరవం ,సమాజ శ్రేయస్సు తో ఎప్పుడైతే వైద్య సేవలు కొనసాగిస్తారో అప్పుడే సమాజంలో వైద్యుడిగా తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. పెద్దలు సేవలను స్ఫూర్తిగా తీసుకొని గ్రామం, చుట్టుప్రక్కల ప్రాంతాల్లో వారందరికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వైద్య వృత్తికి తగిన గుర్తింపు తీసుకువచ్చే విధంగా తమ వంతు తప్పక కృషి చేస్తామని హాస్పిటల్ వైద్యులు కాటూరి వరుణ్ కిరణ్ అన్నారు. డాక్టర్ కొడాలి పాపారావు, డాక్టర్ కొడాలి వరప్రసాదరావు, డాక్టర్ ఖాదర్ ఖాన్, డాక్టర్ మన్యం సత్యనారాయణ సేవలను స్ఫూర్తిగా తీసుకొని ఏ క్షణంలోనైనా వైద్య సేవలు అందించే విధంగా వైద్యశాలలో అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు మరోవైద్యులు కాటూరి వర్షా తరుణ్ అన్నారు. అనంతరం మెగా ఉచిత వైద్య శిబిరం ద్వారా 210 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు ఫైరోజ్ అన్వర్, సపూరబీబీ, గ్రామ పెద్దలు రావూరి ఆంజనేయులు ,నేరెళ్ల కాశి, పీటా శ్రీను, వేదాంతం సూరిబాబు, పలువురు గ్రామ పెద్దలు ,హాస్పిటల్ వైద్య సిబ్బంది ,స్థానికులు పాల్గొన్నారు.

# మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్‌రాం సేవలు ఎనలేనివి

**నిజాంపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మాజీ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్‌రాం దేశం కోసం చేసిన సేవలు ఎనలేనివని జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య అన్నారు. ఆదివారం జగజ్జీవన్‌రాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పేద బడుగు బలహీనవర్గాల కోసం అయన ఎన్నో సేవలందించా రన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడని గుర్తు చేశారు. 30 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా పనిచేశాడని ఆయన తెలిపారు. అనేక సాంఘీక సంస్కరణలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఖాదర్‌బాబు, నాయుడు గోపి, కరీముల్లా, కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, నక్కల పోలిరాజు, పందరబోయిన శ్రీనివాసరావు, కేసన మోహనరావు, కీర్తి శ్రీను, నర్రా సుందరయ్య, నర్రా వెంకటేశ్వరరావు, జాని, శీలం కోటేశ్వరరావు, అబ్దుల్లా, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



